DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 10-03-2026

## జలగలంచ గొత్తికోయలపై... దౌర్జన్యమేంది..?!!

- ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి,,,
- సాగులో ఉన్న భూములలో తీస్తున్న కందకాలు ఆపాలి.,
- తాడ్వాయి రేంజ్ ఫారెస్ట్ ఆఫీసు ముందు నిరసన..
- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి



9



## ఆశ్రమ పాఠశాలలపై అధికారుల నిర్లక్ష్యం?

- వాంతులు, విరోచనాలతో తీవ్ర అవస్థలు పడిన విద్యార్థినులు
- రెండు దఫాలుగా జరిగిన ఘటనతో ఆందోళన
- ఆసుపత్రిలో చికిత్స పొందిన విద్యార్థినులు
- అసలు కారణాలపై ఇంకా స్పష్టత లేదు
- భోజనం నాణ్యతా? తాగునీటి సమస్యా? అనుమానాలు
- ఘటనపై ఐటిడిఏ అధికారులు పరిశీలన చేయలేదన్న ఆరోపణలు

11

### ఏటూరునాగారం ట్రైబల్ హాస్టల్‌లో విద్యార్థినుల అస్వస్థత

ఏటూరునాగారంక్రైం డిడి9వార్త మార్చి 07

ఏజెన్సీ ప్రాంతాల్లో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు, గిరిజన హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురయ్యి ప్రాణాలు సైతం కోల్పోతున్న ఘటనలు చూస్తూనే ఉన్నాము,తాజాగా ఏటూరునాగారం ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో రెండు దఫాలుగా విద్యార్థినులు వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురై తీవ్ర అవస్థలు పడిన సంఘటన అందరికీ విదితమే అయినప్పటికీ ఆశ్రమ పాఠశాలల అటు ఐటీడీఏ కానీ ఇటు సంబంధిత అధికారుల కానీ పర్యవేక్షించిన దాఖలాలు లేవు,మామూలు సమయంలో ఎలాగో సందర్శించరు కనీసం విద్యార్థులు అనారోగ్య పాలైన అప్పుడైనా అధికారులు పట్టించుకుంటే నిర్లక్ష్యపు నీడలో తరచు గురయ్యే సమస్య నుండైన భయట పడొచ్చని భావిస్తున్న విద్యార్థులకు కనీసం అధికారులు మొక్కుబడిగా అయిన స్పందించక పోవడంతో కనీస సౌకర్యాలు లేక అలమటుంచిపోతున్న ఆ చిన్నారులకు మేమున్నాం.

## చెత్త రహిత రామగుండం లక్ష్యం...




8

- 5కే రన్‌తో నగరానికి పిలుపు
- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో 5కే రన్
- క్లీన్ అండ్ గ్రీన్ రామగుండం కోసం ప్రజలందరూ ముందుకు రావాలి

చెత్త రహిత రామగుండంగా నగరాన్ని తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా మేయర్ మహంకాళి స్వామితో కలిసి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

## అవయవదానంతో నలుగురికి పునర్జన్మ

- రైతు పోశెట్టి కుటుంబం ఆదర్శం.
- వాకింగ్ లో రోడ్డు ప్రమాదం.
- బ్రెయిన్ డెడ్ అయిన రైతు పోశెట్టి.
- అవయవాలను దానం చేసిన కుటుంబం.

పెద్దపల్లి జిల్లా ఓదెలకు చెందిన రైతు బద్దె పోశెట్టి (61) మరణానంతరం అవయవదానం చేసి నలుగురికి పునర్జన్మ ప్రసాదించిన ఘటన హృదయాలను కదిలిస్తోంది.

13





7

## ఈ గ్రామం... అభివృద్ధిలోకి!!

- ప్రజల ఆరోగ్యమె ముఖ్యంగా పనులు,రోడ్లన్ని పరిశుభ్రంగా.,
- ప్రజలవద్దకె పాలన సర్వసం గ్రామసభలద్వార పరిస్కారం.,
- వార్డుసభ్యులు సర్పంచు ,ఉప సర్పంచు, ప్రజలతొ గ్రామంలొ పర్యటన,,,



## బిఆర్ఎస్,పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు.

- **ముస్లిం సోదర సోదరీమణులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన వ్యాల్ల హరీష్ రెడ్డి.**

**డిడి9వార్త / రామగుండం మర్చి 10**



స్థానిక ఫైవ్ ఇంక్లైన్ మదీనా మసీద్ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ పార్టీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ పార్టీకీ నన్ను ఆహ్వానించిన ముస్లిం మత పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు సోదరీమణులు కఠోర దీక్షతో అందరు కూడా ప్రతిరోజు ఎంతో కష్టంతో శ్రద్ధతో ప్రతిరోజు కూడా నీతి నిజాయితీతో రంజాన్ మాసం లో రోజా దీక్ష తీసుకొని నెల రోజుల పాటు ఉపవాసం ఉండి రంజాన్ పండుగ జరుపుకుంటారని తెలియజేశారు.. అదేవిదంగా ఈరోజు ఇఫ్తార్ విందులో పాల్గొన్న సోదరులకు ప్రత్యేకమైన ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ మైనార్టీ సోదరులందరూ ఐక్యమత్యం గా ఉంటూ ఆనందంగా జీవించాలని ఆ అల్లా దీవెనలు ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని తెలిపారు.అదేవిధంగా ముస్లిం సోదరుల కుటుంబాలలో ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే మా ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా,ముజీబ్ అక్బర్,గుమ్ శావలి,అబ్దుల్ ఖాదీర్, మీర్జా హస్సేన్, చిస్తి ఏజాజ్, షరీఫ్ ఉమర్ భాయ్, సయ్యద్,అక్బర్, రాజ్ మొహమ్మద్,

## గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి మృతి పట్ల మంత్రి సీతక్క సంతాపం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వరంగల్ జిల్లా గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి మరణం పట్ల మంత్రి సీతక్క సంతాపం తెలిపారు. గంగదేవిపల్లిని దేశానికే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో ఆయన చేసిన సేవలు విశేషమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధిని సాధించవచ్చని కార్యాచరణ ద్వారా నిరూపించిన నాయకుడు రాజమౌళి గారన్నారు. గ్రామ స్వరాజ్య స్ఫూర్తితో పల్లె అభివృద్ధికి కొత్త దిశను చూపుతూ గంగదేవిపల్లిని అభివృద్ధి నమూనాగా నిలిపారని తెలిపారు. ఆయన కృషి ఫలితంగానే 2007లో గంగదేవిపల్లి గ్రామ పంచాయతీకి భారత ప్రభుత్వం నుంచి ఉత్తమ గ్రామ పంచాయతీగా గుర్తింపు లభించిందని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా గ్రామాల అభివృద్ధికి ప్రేరణగా నిలిచిన వ్యక్తి రాజమౌళి గారని, ఆయన మరణం పంచాయతీరాజ్ వ్యవస్థకు తీరని లోటని మంత్రి సీతక్క అన్నారు. రాజమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, శోకసంద్రంలో ఉన్న ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి సీతక్క ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పల్లె ప్రకృతి వనం క్లీనింగ్ఏం పి పి,గాంభీరావుపేట తిరుపతి.



**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 10:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పరిధిలోని టి టి ఎస్ అంతర్గాం ,విలేజ్ అంతర్గం గ్రామ పంచాయతీలో పల్లె ప్రకృతి వనం శుభ్రత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అధికారి తిరుపతి పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది వన పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, మొక్కల చుట్టూ శుభ్రత చర్యలు చేపట్టి పరిశుభ్రమైన వాతావరణం కల్పించారు. అనంతరం గ్రామ సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శి, పాలక వర్గం గ్రామ సిబ్బంది సమిష్టిగా పనిచేశారు. వనాలను సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని అధికారులు పేర్కొన్నారు. గ్రామాలలో పచ్చదనం పెంపొందించేందుకు, ప్రజలు శుభ్రత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.పల్లె ప్రకృతి వనాలు గ్రామాల అందాన్ని పెంచడమే కాకుండా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మండల ప్రజా పరిషత్ అధికారి తిరుపతి అధికారులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధికారి గాంభీరావుపేట తిరుపతి, ఎంపీ బైరి వేణు మాధవ్, పంచాయతీ కార్యదర్శి అంకం రవికుమార్, టిటిఎస్ అంతర్గం గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్, దార వేణి జ్యోతి



## సాలూర తాత్కాలిక తహశీల్దార్ గా సురేందర్ నాయక్

**బోధన్, నిజామాబాద్ జిల్లా 09 మార్చి(డీడీ9 వార్త) :**



సాలూర మండల తాత్కాలిక తహశీల్దార్ గా రుద్రూర్ ఉప తహశీల్దార్ సురేందర్ నాయక్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహశీల్దార్ శశిభూషణ్ వ్యక్తిగత కారణాల వల్ల సెలవుపై వెళ్లడంతో, అప్పటి నుంచి ఎడపల్లి ఉప తహశీల్దార్ అనూష తాత్కాలిక బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా ఆమె ఆ బాధ్యతల నుండి తప్పుకోవడంతో, పై అధికారుల ఆదేశాల మేరకు సురేందర్ నాయక్‌ను ఆ స్థానంలో నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు

## మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



నేడు మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గండికోట సుధీర్ యాదవ్ ఆదివారం రోజున పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, ఆర్డబ్ల్యూఎస్ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క ని హైదరాబాదులోని ప్రజాభవన్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరు అనడానికి మన మంత్రివర్యులు సీతక్క ఓ చక్కటి ఉదాహరణ అని ఆయన అన్నారు. ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టిన సీతక్క విద్యార్థిగా, విప్లవోద్యమం నాయకురాలిగా, లాయర్ గా, రాజకీయ నాయకురాలిగా, ప్రస్తుతం మంత్రిగా కష్టపడుతూ, ప్రజల మన్ననలు పొందుతూ అంచలంచలుగా ఎదిగి ఈ స్థాయికి వచ్చారని అన్నారు. మంత్రి సీతక్క స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. ములుగు నియోజకవర్గ, జిల్లా అభివృద్ధిలో మంత్రి సీతక్క గారు చేస్తున్న కృషి మరువలేనిదని, అందుకే ఆమె వెంట



## కాంపల్లి లక్ష్మీ ప్రసన్న రఘు 22 వ డివిజన్ అంగన్వాడీలో ఎయిర్ కూలర్ పంపిణీ.

- **ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తీరుస్తామని హామీ.**

**డిడి9వార్త / రామగుండం మర్చి 10:**

ఈరోజు స్థానిక 22వ డివిజన్ అంగన్వాడి కేంద్రం లో పసిపిల్లల హృదయాలను గెలుచుకున్న కాంపల్లి లక్ష్మీప్రసన్న రఘు పిల్లలు వేడి తాపాన్ని తట్టుకోలేకపోతున్నారు అట్టి విషయాన్ని తెలుసుకున్న కాంపల్లి లక్ష్మీ ప్రసన్న రఘు ఎండాకాలం లో వేడి తాపాన్ని తగ్గించే విధంగా ఒక ఎయిర్ కూలర్ పంపిణీ చేయడం జరిగింది అలాగే చిన్నపిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది అలాగే అంగన్వాడి మేడం అయిన సునీత చిన్న చిన్న సమస్యలు చెప్పడం జరిగింది.వాటిని కూడా తీరుస్తామని వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్ టీం అయినా సురేష్ సందీప్ ప్రవీణ్ పి నవీన్ అరుణ్ అన్వేష్ సతీష్ శ్రీనివాస్ నవీన్ బూర్ల శ్రీనివాస్ అంజయ్య అన్వేష్ అరుణ్ తదితరులు





## చెన్నూరు గ్రామంలో మహిళా సమైక్య భవన పనుల ప్రారంభోత్సవం

**పాలకుర్తి మార్చి 09(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామంలో గ్రామ మహిళా సమైక్య భవన నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను ఆమె ప్రారంభించి, మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా మరింత బలపడాలని ఆమె అన్నారు గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ఈ భవనం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు మరియు ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు అనంతరం చెన్నూరులోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు





## మహిళా సాధికారతకు ఎల్ఐసి కృషి చేస్తుంది

- **ఎల్ ఐ సి ఏజెంట్లు నరేష్, నవీన్ కుమార్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చి09):**

ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని దూసకల్ గ్రామంలో జీవిత భీమా సంస్థ ఎల్ ఐ సి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎల్ ఐ సి ఏజెంట్లు నరేష్, నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో గల మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. మహిళలకు భద్రత, ఎంపవర్‌మెంట్‌పై చట్టపరమైన అవగాహన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్లు నరేష్ నవీన్ కుమార్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక భద్రత కోసం ఎల్ఐసి ప్రత్యేక పాలసీలు, పథకాలను తీసుకువచ్చిందని తెలిపారు.సామాజిక సేవలో భాగంగా భారతీయ జీవిత భీమా సంస్థ విద్యార్థులకు స్కాలర్షిప్ వంటి ఎన్నో వినూత్నమైన సేవలు చేస్తుందని అన్నారు.అంతేకాకుండా మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి అభివృద్ధికి ఎల్ఐసి కట్టుబడి ఉందని తెలిపారు.మహిళా దినోత్సవం రోజుననే కాకుండా ప్రతిరోజు మహిళలు గౌరవించబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి శ్వేతా,ఏ ఎన్ ఎమ్ గౌసియా బేగం,ఆశ కార్యకర్తలు యాదమ్మ, జ్యోతి, సరోజ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.







## నూతన విద్యుత్ లైన్ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ...

- **ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి దిశగా అడుగులు...**

**అశ్వారావుపేట:మార్చి 09(డిడి 9 వార్త)**

అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామపంచాయతీ పరిధిలోని కొర్రివారిగుంపు గ్రామంలో నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు పనులకు సోమవారం గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలనే లక్ష్యంతో ఈ కొత్త విద్యుత్ లైన్ పనులను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాంతంలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకువస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరచడమే తమ లక్ష్యమని చెప్పారు. ముఖ్యంగా విద్యుత్, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సదుపాయాలను గ్రామాలకు అందించడం ద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. కొర్రివారిగుంపు ప్రాంత ప్రజలు ఇంతకాలం సరైన విద్యుత్ సరఫరా లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ముఖ్యంగా రాత్రి సమయంలో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడేవారని, ఇప్పుడు కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు ద్వారా ఈ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత గ్రామంలోని ప్రతి ఇంటికి స్థిరమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని చెప్పారు. వ్యవసాయం, చిన్న వ్యాపారాలు మరియు గృహ అవసరాలకు విద్యుత్ ఎంతో కీలకమని, అందుకే గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అలాగే అశ్వారావుపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలు తమకు ఎదురయ్యే సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కూడా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న విద్యుత్ లైన్ పనులు ప్రారంభం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపాక గ్రామ సర్పంచ్ సోడెం ఆదిలక్ష్మి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించేందుకు ఆయన ఎల్లప్పుడూ ముందుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య మేఘ్య , మాజీ సర్పంచ్ కునుసోతు లింగయ్య , వీర్నాల నాగు , నల్లపు చిట్టిబాబు, నల్లపు లక్ష్మణ్ రావు, నల్లపు సుబ్బారావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## నూతన కలెక్టర్ సందీప్ కుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ, మార్చి 9 (డిడి 9 వార్త )**

జనగామ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్ ఝా ను స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే గారు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, చిల్పూర్ దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ శివకుమార్ పాల్గొన్నారు. అలాగే జిల్లా నాయకులు నామాల బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి, లోనే శ్రవణ్ కుమార్ తదితరులు కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే పాయం..

**మణుగూరు. మార్చి 9(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లో ఇటీవల హోళీ పండుగ సందర్భంగా గోదావరి నదిలో మిత్రుడిని కాపాడబోయి మరణించిన పద్ధం ప్రసాద్ కుటుంబాన్ని సోమవారం నాడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరామర్శించారు. మండలంలోని రైల్వే స్టేషన్ సమీపాన గల న్యూ పద్మగూడెం గ్రామానికి చెందిన పద్ధం ప్రసాద్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెబుతూ తమ సానుభూతిని తెలియచేసారు. అనంతరం మరో కార్యక్రమంలో మణుగూరు మండలానికి చెందిన వ్యాపారస్తులు బేతంచర్ల వెంకట కోటయ్య గారు ఇటీవల అనారోగ్యంతో మరణించారని తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్,తోగ్గుడెం సర్పంచ్ మడకం క్రిష్ణ, ఉప సర్పంచ్ కొమరం మహేష్, శివ సైదులు,పాలమూరి రాజు,దొడ్డపిన్ని మధు,మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సంక్షోభంలో రైస్ మిల్లర్లు...

- ఆత్మహత్యలు శరణ్యం అంటున్న యజమానులు
- ములుగులో మిల్లర్లు నల్లబ్యాడ్జిలతో నిరసన
- సమస్యలు పరిష్కరించాలంటూ జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం
- 25% పెనాల్టీని 12 శాతం వడ్డీని రద్దు చేయాలి
- డిఫాల్ట్ మిల్లర్లను ప్రభుత్వమే ఆదుకోవాలి




**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ గారి ఆధ్వర్యంలో ములుగు జిల్లాకు చెందిన రైస్ మిల్లర్లు నేడు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి తమ సమస్యలను వివరించి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మిల్లర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు మరియు ప్రభుత్వానికి మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తున్న రైస్ మిల్ ఇండస్ట్రీ గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని తెలిపారు. ప్రభుత్వ విధానాలు, పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులు, విద్యుత్ చార్జీలు, గోదాముల కొరత, ధాన్యం నాణ్యత సమస్యలు వంటి అనేక కారణాల వల్ల రైస్ మిల్లర్లు నష్టాల బాటలో నడుస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా 201920 కరోనా కాలంలో ప్రభుత్వం ధాన్యం భారీగా కేటాయించడంతో చాలా రైస్ మిల్లులు సమయానికి బియ్యం అందించలేకపోయాయని తెలిపారు. హమాలీలు, గోదాముల కొరత వంటి కారణాల వల్ల ధాన్యం నిల్వలు ఎక్కువకాలం ఉండి నాణ్యత దెబ్బతిన్నదని, దీనివల్ల మిల్లర్లు భారీ నష్టాలను చవిచూశారని చెప్పారు. అదేవిధంగా అప్పట్లో ధాన్యం మద్దతు ధర 1835 రూపాయలు ఉండగా ప్రస్తుతం 202526 నాటికి అది 2389 రూపాయలకు పెరిగిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో డిఫాల్ట్ మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం అందించాలంటే అదనంగా లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని, దీనితో పాటు ప్రభుత్వం విధించిన 25 శాతం పెనాల్టీ మరియు 12 శాతం వడ్డీ మిల్లర్లపై తీవ్రమైన ఆర్థిక భారంగా మారిందని అన్నారు. ఇటీవల కరీంనగర్ జిల్లాలో ఒక డిఫాల్ట్ రైస్ మిల్ కుటుంబానికి చెందిన మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటనను ప్రస్తావిస్తూ, ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మిల్లర్లు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడో వంతు రైస్ మిల్లులు డిఫాల్టర్లుగా మారిన పరిస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు.అంతేకాకుండా మిల్లర్లకు ప్రభుత్వం నుంచి రావలసిన మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ చార్జీలు, డ్రైయేజ్ చార్జీలు మరియు కస్టోడియన్ చార్జీలు కూడా గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీ మరియు 12 శాతం వడ్డీని మాఫీ చేసి, ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని నాలుగు వాయిదాలలో చెల్లించే విధంగా అవకాశం కల్పించాలని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రభుత్వం ను కోరింది. రైస్ మిల్ పరిశ్రమ రైతులకు మద్దతుగా నిలుస్తూ వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కీలక రంగమని, ఈ రంగం క్షీణిస్తే రైతులు, కార్మికులు, రవాణా రంగం వంటి అనేక రంగాలు ప్రభావితమవుతాయని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం మిల్లర్ల సమస్యలను పరిగణలోకి తీసుకొని తక్షణమే అనుకూల నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ మరియు అసోసియేషన్ సభ్యులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా ముగ్గురు విద్యార్థులకు తీవ్ర అస్వస్థత..

- ఘటనకు సంబంధించి బాధ్యులపై తీవ్రఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే రేగా..

**మణుగూరు. మార్చి 9(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని బిసి సంక్షేమ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా ముగ్గురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో హుటాహుటిన స్థానిక వంద పడకల ఆసుపత్రి కి తరలించారు. విషయం తెలుసుకుని వెంటనే మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆసుపత్రికి చేరుకుని పిల్లల ఆరోగ్య పరిస్థితినీ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ లకు సూచించారు. ఈ సంఘటనకు సంబంధించిన బాధ్యులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రేగా కాంతారావు వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.



## బీసీలకు జనాభా ప్రాతిపదికను బడ్జెట్ కేటాయించాలి


- తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య

**మహేశ్వరం, మార్చ్ 09(డిడి 9వార్త):**

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం లోని తహసీల్దార్ కార్యాలయం ముందు కూడా ధర్నా చేయడం జరిగింది. డిప్యూటీ తహసిల్దార్ నరేష్ కి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదయ్య మాట్లాడుతూ బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. బీసీలకు జనాభా ప్రాతిపదికను బడ్జెట్ కేటాయించాలని ఆయన కోరారు. మార్చి 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో బీసీలకు 50 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నం అన్నారు. జనగణలో కుల గణనా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం బీసీల కు కూడా అట్రాసిటీ చట్టాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంలో కూడా బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం బీసీలకు బ్యాంకులతో సంబంధం లేకుండా చిన్న వ్యాపారస్తులకు 10 లక్షల రూపాయలను వ్యక్తిగత రుణం కింద ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం, కేంద్రంలోను, రాష్ట్రంలోను నామినేటెడ్ పోస్టులలో 50% రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని రానున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం విద్య హక్కు చట్టం ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ వర్గాల పిల్లలకు ఉచిత నాణ్యమైన విద్యా ను అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి రాపోలు రమేష్, అధ్యక్షులు బ్రహ్మాచారి, దేవేందర్ గౌడ్, చాకలి కుమార్, బి. రామచంద్రయ్య, పి. యాదయ్య. టీ చంద్రయ్య, డి.పోచయ్య, కాళిదాసు, సి, హెచ్. రామస్వామి కే రాములు తదితరులు పాల్గొన్నారు.




## అమ్మ సేవాసదనం వ్యవస్థాపకురాలు దశదినకర్మలో పాల్గొన్న తాటి వెంకటేశ్వర్లు




**అశ్వరావుపేట:మార్చి09 (డిడి 9వార్త)**

అశ్వారావుపేట పట్టణంలో అమ్మ సేవాసదనం వ్యవస్థాపకులు కూరపాటి అనసూయ గారి దశదిన కర్మ లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన *బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు * ఈ సందర్భంగా వారు ఏర్పాటుచేసిన సంతాప సభలో మాట్లాడుతూ అనసూయ గారు ఎందరో వృద్ధులను అనాధలను వారి ఆశ్రమంలో ఆశ్రయం కల్పించి వారి తోడుగా ఉన్నారు.మన మధ్యన అనసూయ గారు లేకపోవడం దురదృష్టకరం అని అన్నారు... ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అంకిత మల్లికార్జున రావు , బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి యు ఎస్. ప్రకాష్ , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సంపూర్ణ , మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్ , టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మోటూరి మోహన్ , నాగబాబు , రవి , తదితరులు పాల్గొన్నారు..



## మణుగూరు పట్టణం లో 5 కె రన్..




- "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా నిర్వహణ..

**మణుగూరు. మార్చి 9(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లో సోమవారం నాడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా 5 కె రన్ నిర్వహించారు.మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని పూల మార్కెట్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, సిఐ నాగబాబు, ఎంపీఓ పల్నాటి వెంకటేశ్వర్లు, సిబ్బంది మరియు మీడియా మిత్రులు, ప్రజలు పాల్గొన్నారు.



# బిల్లు కంటే ఎక్కువ అదనపు వసూళ్లు

- **సామాన్యుడి జేబుకు గ్యాస్ డెలివరీ చిల్లు!**
- **అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలి**
- **ప్రజాపక్షం సామాజిక కార్యకర్త కైరుద్దీన్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఒక సామాన్యుడి అనుభవం మధ్యాహ్నం వేళ.. కిచెన్‌లో గ్యాస్ అయిపోవడంతో గృహిణి కంగారు పడింది. అదృష్టవశాత్తూ ముందు రోజే బుక్ చేయడంతో డెలివరీ బాయ్ సిలిండర్ తీసుకువచ్చాడు. బిల్లులో ఉన్న మొత్తం చూసి ఆమె డబ్బులు తీసి ఇచ్చింది. కానీ, ఆ డెలివరీ బాయ్ అక్కడే ఆగిపోయాడు. "అమ్మా.. డెలివరీ ఛార్జీలు, టీ ఖర్చులకి ఒక 50 రూపాయలు అదనంగా ఇవ్వండి" అన్నాడు. "బిల్లులో ఉన్నదే కదా బాబూ ఇవ్వాలి?" అని ఆమె అడిగితే.. "మేము ఎండలో మోసుకొస్తున్నాం కదమ్మా, మీరు ఇవ్వాల్సిందే" అంటూ మొండికేశాడు. ఇది ఒక్కరి ఇంట్లో జరుగుతున్న కథ కాదు.. ఊరు వాడ ప్రతి ఇంటా వినిపిస్తున్న గోడు.

**అసలు విషయం ఏమిటంటే?**

గ్యాస్ కంపెనీలు డెలివరీ సిబ్బందికి జీతాలు, పెట్రోల్ అలవెన్సులు అన్నీ కలుపుకునే గ్యాస్ ధరను నిర్ణయిస్తాయి. వినియోగదారుడి ఇంటికి చేర్చడం వారి బాధ్యత. కానీ, "డెలివరీ ఛార్జీలు", "మెట్ల ఛార్జీలు" అంటూ సామాన్యుడిని ఇబ్బంది పెట్టి అదనపు డబ్బులు వసూలు చేయడం ఇప్పుడు సర్వసాధారణమైపోయింది.

**మనం ఏం చేయాలి?**

ధైర్యంగా అడగండి: బిల్లులో ఉన్న మొత్తం కంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువ ఇవ్వనని స్పష్టంగా చెప్పండి.
రసీదు అడగండి: ఒకవేళ అదనపు ఛార్జీలు అని అడిగితే, దానికి సంబంధించిన అధికారిక రసీదు చూపమని కోరండి.

**ఫిర్యాదు చేయండి**

ఎవరైనా సిబ్బంది మిమ్మల్ని ఇబ్బంది పెడితే, వెంటనే హెచ్‌పి గ్యాస్ హెల్ప్‌లైన్ నంబర్ 1906 కు ఫిర్యాదు చేయండి.

**ముగింపు:**

మనం ఇచ్చే 20 లేదా 30 రూపాయలు చిన్నవిగా అనిపించవచ్చు. కానీ, వేల సంఖ్యలో ఉన్న వినియోగదారుల నుండి ఇలా వసూలు చేయడం ద్వారా లక్షల రూపాయల అక్రమ సంపాదన జరుగుతోంది. వినియోగదారులు మేల్కొంటేనే ఈ అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట పడుతుంది.




## నెల్లుట్లలో తాపీ మేస్త్రి సంఘ భవనానికి స్థలం, నిధులు ఇవ్వాలని సర్పంచ్‌కు వినతి

**జనగామ మార్చి9 (డిడి 9 వార్త) బ్యూరో**

జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ని తాపీ మేస్త్రి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలోని తాపీ మేస్త్రి సంఘానికి భవనం నిర్మించేందుకు గ్రామపంచాయతీ పరిధిలో స్థలాన్ని కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రిలకు సమావేశాలు, కార్యకలాపాలు నిర్వహించేందుకు ప్రత్యేక భవనం అవసరం ఉందని తెలిపారు. భవనం నిర్మాణానికి పంచాయతీ సహకారం అందించాలని సర్పంచ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎస్తపురం శ్రీనివాస్, కార్యదర్శి బండారి ఆంజనేయులు, సహాయ కార్యదర్శి నల్ల స్వామి, కోశాధికారి బండి పాపయ్య, కార్యవర్గ సభ్యులు మిడతపల్లి పరశురాములు, నర్సింగ చెంద్రయ్య, దామెర మల్లేష్, బైరపాక కుమార్, నల్ల ఇషాక్, నల్ల చంద్రయ్య, దామెర రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా ఆసుపత్రిలో మరుగుదొడ్లకు తాళాలు

- **ఇబ్బందుల్లో ఆసుపత్రి రోగులు**
- **రోగులకు సరిపడా మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి**
- **ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం భద్రయ్య**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న ఏరియా ఆసుపత్రిలో మరుగుదొడ్లకు ఆసుపత్రి నిర్వహకులు, సిబ్బంది తాళాలు వేస్తుండడంతో రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారనీ ఎమ్మార్పీఎస్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు గడ్డం భద్రయ్య తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరిపడా మరుగుదొడ్లు లేవని వారికి సరిపడా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అయితే ఆసుపత్రిలో ఉన్న మరుగుదొడ్లకు తాళాలు వేసి ఉండడం విడ్డూరంగా ఉందని దీనితో సిబ్బంది పని తప్పించుకునేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అర్థమవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రి మరుగుదొడ్లలో పారిశుద్ధ్యం కొరబడిందని ఆయన ఆరోపించారు. ములుగు ఆస్పత్రి నిర్వాహకులు సూపరింటెండెంట్ వెంటనే స్పందించి మరుగుదొడ్లను తెరిపించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి 13 ఏళ్ల జైలు శిక్ష

- **రూ.13 వేల జరిమానా**
- **బాధితురాలి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం ఆదేశించిన కోర్టు**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 09 (డిడి9 వార్త):**

గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి పెద్దపల్లి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు 13 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. అలాగే రూ.13,000 జరిమానా విధిస్తూ బాధితురాలి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. మంథని ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మంథని కిరణ్ @ నికిల్ (24) అనే వ్యక్తి ప్రేమ పేరుతో బాధితురాలిని వేధించడంతో ఆమె మానసిక వేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం కేసును కోర్టులో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి కె.స్వప్నరాణి ఇరుపక్షాల వాదనలు, సాక్ష్యాలను పరిశీలించి నిందితుడికి 13 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకేన రవీందర్ సాక్షులను సమర్థంగా ప్రవేశపెట్టి నేరాన్ని రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించారు. కేసు విచారణలో పోలీస్ అధికారులు సహకరించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించారు.

## ఇన్విటేషన్ లేని వారు ఫంక్షన్కు వస్తే జరిమానా

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఈ బోర్డు మహబూబాబాద్ లోని ఫంక్షన్ హాల్ ముందు ఏర్పాటు చేశారు. కేసముద్రంలో కూడా దాదాపు అన్ని ఫంక్షన్ హాళ్ళకు 150 నుంచి 200 మంది వరకు ఫంక్షన్ కు పిలవని బయటి వ్యక్తులు వస్తున్నారనీ ఇలాంటి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిసింది.




## మహిళల సాధికారతతోనే సమాజ అభివృద్ధి: ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**జనగామ మార్చి 9 (డిడి 9వార్త )బ్యూరో**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే ఏ రంగంలోనైనా వారు రాణిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో పలువురు మహిళా ఉద్యోగులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## లింగాల నరసింహ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాళులు

**జనగామ మార్చి 9 (డిడి 9వార్త) బ్యూరో**

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్వర్ రెడ్డి తండ్రి లింగాల నరసింహ రెడ్డి గారి ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై నరసింహ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసింహ రెడ్డి సమాజానికి చేసిన సేవలు స్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కోళ్ల రవి గౌడ్,నర్సింహా రెడ్డి, భాస్కర్ రెడ్డి, నామాల బుచ్చయ్య సర్పంచు పోకల శ్రీనివాస్ ,లింగాల సతీష్ రెడ్డి లింగాల వంశీ రెడ్డి , మనోజు, అభిలాష్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా కలెక్టర్‌ను కలిసిన కుసుంబాయి తండా సర్పంచ్

**జనగామ మార్చి 9 (డిడి 9 వార్త) బ్యూరో**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కుసుంబాయి తండా గ్రామ సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ ఈరోజు జిల్లా కలెక్టర్‌ను గ్రీవెన్స్ కార్యక్రమంలో కలిసి గ్రామ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో గ్రామపంచాయతీ భవనం లేకపోవడం వల్ల పరిపాలన నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే కుసుంబాయి తండా గ్రామానికి గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవనం లేకపోవడంతో సమావేశాలు నిర్వహించడం, ప్రజలకు సేవలు అందించడం వంటి పరిపాలన సంబంధిత పనులు సక్రమంగా నిర్వహించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కావున గ్రామ అభివృద్ధి దృష్ట్యా త్వరగా నిధులు మంజూరు చేసి గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి సహకరించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.


గ్రామ పంచాయతీ కార్యాలయము, కుసుంబాయి తండా

# ఈ గ్రామం,,,అభివృద్ధిలోకి!!

- ప్రజల ఆరోగ్యమె ముఖ్యంగా పనులు,రోడ్లన్ని పరిశుభ్రంగా,,
- ప్రజలవద్దకె పాలన సర్వసం గ్రామసభలద్వార పరిస్కారం,,
- వార్డుసబ్యులు సర్పంచు ,ఉప సర్పంచు, ప్రజలతొ గ్రామంలొ పర్యటన,,,
- రోడ్లన్నిపరిశుభ్రంగా పనులు,, ప్రతిగల్లికి సి సి రోడ్లు,,
- అభివృద్ధిచేయడమె లక్షంగా ప్రజల మనిషిగా,,

**ఏటూరునాగారం క్రైం**

అభివృద్ధి పథంలోకి ఈగ్రామం అడుగులు వేస్తుంది,,ప్రజలు మెచ్చిన ప్రజాప్రతినిధిగా ప్రజల్లొకి వెల్తుండెను ప్రతిరోజు గ్రామసమస్యలపైనె దృష్టిపెట్టెను మండలంలొ కాటాపురం ఆదర్శగ్రామంగా నిలిచెందుకు పనులు నిలుస్తున్నాయి



వార్డుసబ్యులు జి పి కార్మికులు సర్పంచు ఉప సర్పంచు ప్రతిరోజు గ్రామంలొ పర్యటిస్తున్నారు ప్రజలవద్దకె పాలన రెండురోజులుగా వార్డుల వారిగా వెల్లుతున్నారు కార్మికులు రోడ్లవెంబడి పడినచెత్త,,చెదారం ఊడవటం ట్రాక్టర్ లొ ఏరువేస్తె అదినిండటంతొ ఊరిచివరలొ ఉన్నడంపింగ్ యార్డులొ పడవేస్తున్నారు ఈవిధంగా ప్రతిరోజు పారుశుద్య పనులుచేపిస్తుండటం మూలంగా రోడ్లన్ని పరిశుభ్రంగా ఉంటున్నాయి, ఇదిలా ఉండగా గ్రామంలొ గల్లిరోడ్లపై దృష్టిపెట్టారు ఎస్సీకాలనిలొ సి సి రోడ్లనిర్మాణానికి భూమిపూజ చేశారు వర్షాకాలం రాకముందె కాలనీలొ రోడ్లనిర్మాణం పూర్తిచేయనున్నారు కాలనీవాసులు గతంలొ వర్షకాలమంతా రోడ్లులేక అవస్థలు పడేది కాని ఈ ఏడాది కొత్తసర్పంచుల పాలన వచ్చింది, సర్పంచు దిడ్డిమోహన్ రావు ప్రజల వద్దకు పాలనకు చేయుత నిస్తున్నారు గ్రామంలొ నెలకున్న ప్రతిసమస్యను గ్రామసభలొ ప్రశ్నించాలి ఆ హక్కుప్రజలకు ఉందని ప్రజల కోసమె పనిచేస్తున్నామని తెలుపుతున్నారు, వచ్చేది వర్సాకాలం సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందుగానె చర్యలుచేపట్టెందుకు నివేదికలు రూపొందిస్తున్నారు ప్రజలకు అనుగునంగా కార్యదర్సి పనులు చేపిస్తు జి పి కార్మికుల పారిశుద్యపనుల వద్ద ఉండాలని ప్రజలు, మహిళలు,,వార్డుసబ్యులు యువకులు కోరుతున్నారు కేవలం గ్రామం అభివృద్ధి హర్పంచు,,ఉప సర్చంచు,,వార్డుసబ్యులె కనీపిస్తున్నారు కార్యదర్సి ఏరని వస్తుందా ఆపీసులోనె ఉండటం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు





# ఏజెన్సీలో లిక్కర్ సిండికేట్ల ఆగడాలు
# బెల్ట్ షాపుల రాజ్యం

- అధిక ధరలతో కోట్ల దందా

**గుండాల, మార్చి 9 (ప్రత్యేక ప్రతినిధి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం గుండాల గ్రామంతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో లిక్కర్ సిండికేట్లు అక్రమ మద్యం వ్యాపారాన్ని బహిరంగంగానే సాగిస్తున్నాయనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అనుమతితో నడిచే వైన్ షాపుల్లో వినియోగదారులు అడిగిన మద్యం బ్రాండ్లు దొరకని పరిస్థితి నెలకొనగా, గ్రామాల్లో నడుస్తున్న బెల్ట్ షాపుల్లో మాత్రం అన్ని రకాల మద్యం సులభంగా లభిస్తుండటం అనేక అనుమానాలకు తావిస్తోంది. స్థానికుల ప్రకారం వైన్ షాపుల్లో ఉద్దేశపూర్వకంగా కొరత సృష్టించి అదే మద్యం బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ బెల్ట్ షాపుల్లో ప్రతి మద్యం సీసాపై ₹25 వరకు అదనంగా వసూలు చేస్తూ వినియోగదారులను దోచుకుంటున్నారని చెబుతున్నారు. రోజుకు వందల సంఖ్యలో మద్యం సీసాలు విక్రయిస్తూ నెలకు లక్షల రూపాయల అక్రమ లాభాలు ఆర్జిస్తున్నట్లు సమాచారం. ఏజెన్సీ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు నిషేధితమైనప్పటికీ, గుండాల మండలంలోని పలు గ్రామాల్లో అవి బహిరంగంగానే నడుస్తున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. లిక్కర్ సిండికేట్లు గ్రామాల వారీగా నెట్‌వర్క్ ఏర్పాటు చేసి బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలను నియంత్రిస్తున్నాయని సమాచారం. ఈ వ్యవస్థ ద్వారా కోట్ల రూపాయల అక్రమ దందా జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ అక్రమ వ్యాపారంపై పలుమార్లు ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలవారీ మామూళ్లతో అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో బెల్ట్ షాపులు మరింత ధైర్యంగా తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నాయని స్థానికులు అంటున్నారు. గ్రామాల్లో మద్యం సులభంగా అందుబాటులో ఉండటంతో యువత దానికి బానిసలవుతున్నారని, కుటుంబాల్లో ఆర్థిక సమస్యలు పెరుగుతున్నాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు మద్యం విక్రయాలు పెరగడం వల్ల గ్రామాల్లో సామాజిక సమస్యలు కూడా అధికమవుతున్నాయని చెబుతున్నారు. ఇక వైన్ షాపుల్లో అన్ని రకాల మద్యం అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు తప్పనిసరిగా బెల్ట్ షాపులనే ఆశ్రయించాల్సి వస్తోంది. అక్కడ అయితే ప్రభుత్వ ధరలకంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయాలు జరుగుతుండటం ప్రజలకు భారంగా మారింది. ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి గుండాల మండలంలోని బెల్ట్ షాపులపై ప్రత్యేక దాడులు నిర్వహించాలని, అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే వైన్ షాపుల్లో కూడా అన్ని రకాల మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లిక్కర్ సిండికేట్ల అక్రమ దందాపై ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా? లేక ఇదే పరిస్థితి కొనసాగుతుందా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

# నాలుగు లేబర్ కోడ్స్‌పై అవగాహన కార్యక్రమం

- ఆర్జీ-1లో ప్రత్యేక కార్యక్రమం
- కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం కొత్త చట్టాలపై స్పష్టమైన అవగాహన అవసరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ బిస్వ భూషణ్ ప్రుస్టి




**పెద్దపల్లి బ్యూరో, మార్చి 09 (డిడి9 వార్త):**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్‌పై అవగాహన కల్పించేందుకు ఆర్జీ-1 జీఎం కార్యాలయ సమావేశ హాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) హైదరాబాద్ రీజియన్ - తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన బిస్వ భూషణ్ ప్రుస్టి హాజరయ్యారు. గౌరవ అతిథులుగా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) మంచిర్యాల అట్ రామగుండం ఎం.డి. యూసఫ్ చౌటుపల్లి, ఏఐటీయూసీ గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీను, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఆర్జీ-1 అధికారుల సంఘం ప్రతినిధి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు, ఉద్యోగులకు కొత్త లేబర్ కోడ్స్‌పై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్జీ-1 పరిధిలోని అన్ని గనుల సంక్షేమాధికారులు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ బిస్వ భూషణ్ ప్రుస్టి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను సమగ్రంగా మార్చి నాలుగు లేబర్ కోడ్స్‌గా రూపొందించిందన్నారు. నవంబర్ 21 నుండి అమలులోకి వచ్చిన ఈ కొత్త చట్టాలపై అవగాహన కల్పించడం చాలా అవసరమన్నారు. కార్మికుల సంక్షేమం, హక్కులు, భద్రత, వేతన నిర్మాణం మరియు పారదర్శక ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ లేబర్ కోడ్స్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ చట్టాలను సరిగ్గా అర్థం చేసుకుని అమలు చేస్తే కార్మికులకు మరింత ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ బిస్వ భూషణ్ ప్రుస్టిని అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎసిఎంవో డాక్టర్ అంభిక, ఓసి-5 ప్రాజెక్ట్ ఆఫీసర్ డి. రమేష్, డీజీఎం సివిల్ వరప్రసాద్, డీజీఎం ఎక్స్‌ప్లోరేషన్ రమేష్, పర్సనల్ అధికారులు నాగుల వేణు, ఫిరోజ్ ఖాన్, హనుమంతరావు, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, కాంట్రాక్టర్లు, గనుల సంక్షేమాధికారులు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు మరియు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.




# చిచ్చర పిడుగు 'అయాన్ష్'...ఒకే రోజు రెండు పతకాలు

- రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ, కరాటే టోర్నమెంట్లలో మెరిసిన 8ఏళ్ల కరాటే కిడ్

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 09 (డిడి9 వార్త):**

గోదావరిఖని తిలక్ నగర్ డౌన్‌కు చెందిన రాకం శ్వేత-కిరణ్ కుమారుడు కరాటే కిడ్ అయాన్ష్ (8) తన ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నాడు. ఆదివారం జరిగిన 5వ రాష్ట్ర స్థాయి ఓపెన్ ఇన్ ఆల్ స్టైల్ కుంగ్ ఫూ, కరాటే చాంపియన్‌షిప్-2026 మరియు అంతర్ రాష్ట్ర కరాటే చాంపియన్‌షిప్-2026 టోర్నమెంట్లలో పాల్గొని ఒకే రోజు రెండు పతకాలు సాధించి ప్రశంసలు అందుకున్నాడు. స్థానిక చంద్రశేఖర్ నగర్‌లోని గుడ్ మార్నింగ్ గ్రామర్ స్కూల్‌లో 3వ తరగతి చదువుతున్న అయాన్ష్, డ్రాగన్ షోటోకాన్ కరాటే క్లబ్ మాస్టర్ పి. చందు వద్ద గత ఐదు నెలలుగా కరాటే శిక్షణ పొందుతున్నాడు. ఇవే అతని తొలి టోర్నమెంట్లు కాగా ఒకే రోజు వేర్వేరు చోట్ల జరిగిన రెండు పోటీల్లో ప్రతిభ కనబరిచి రెండు పతకాలు, సర్టిఫికెట్లు సాధించాడు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో డ్రాగన్ స్వోర్డ్ కుంగ్ ఫూ అకాడెమీ నిర్వహించిన టోర్నమెంట్‌లో కటాస్ విభాగంలో రజత పతకం సాధించగా, మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లో జెన్ షిటో ర్యూ కరాటే స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంట్‌లో కాంస్య పతకం గెలుచుకున్నాడు. 8 ఏళ్ల వయసులోనే అద్భుత ప్రతిభ



కనబరిచిన ఈ చిన్నారి భవిష్యత్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలని మాస్టర్ చందు, తల్లిదండ్రులు శ్వేత-కిరణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.







## ఆసుపత్రిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- **ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
- **నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.5.31 కోట్లు మంజూరు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధిడిడి9వార్త(మార్చి09):::**

షాద్ నగర్ వంద పడకల ఆసుపత్రిని అత్యధిక సదుపాయాలతో, పూర్తి స్థాయి వసతులతో నిర్మాణం చేపట్టబోతున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు.లింగారెడ్డిగూడెం శివారులోని అలీసాబ్ గూడ వద్ద నిర్మిస్తున్న నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాల కల్పన కోసం అదనంగా రూ.5.31 కోట్లు ప్రభుత్వం ఇటీవలే మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం ఎమ్మెల్యే శంకర్ స్థానిక సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ అశోక్ ఆధ్వర్యంలో తన చేతులో మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మంజూరైన నిధుల ద్వారా ఆసుపత్రిలో ప్రహరీ నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు, మెడికల్ ల్యాండ్రీ, మోడ్రన్ కిచెన్ షెడ్, పార్కింగ్ షెడ్, మార్చురీ భవనం, బయో వేస్టేజ్ నిర్వహణ లను చేపడుతామని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి అత్యాధునిక వైద్యం ఇక్కడ అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే నిర్మాణం పనులు పూర్తి చేసి ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కార్యనిర్వహణ అధికారి డాక్టర్ విష్ణువర్ధన్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి, లింగారెడ్డి గూడా గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, గ్రామస్తులు కందూరి అంజయ్య గౌడ్, రంగంపల్లి రమేష్ గౌడ్, వార్డు సభ్యుడు మల్లేష్ యాదవ్, వీరేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, మంగలి రమేష్, అరుణ్ కుమార్, మహమ్మద్, గంటల శంకరయ్య, పక్కనే నరేష్, గోద జంగయ్య, ఖదీర్, విగ్నేష్, బాలరాజు గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

## విప్లవ వీర కిషోరం షహీద్ భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

- **రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 09 (డిడి9 వార్త):**

స్వాతంత్ర్య సమరయోధుడు షహీద్ భగత్ సింగ్ విగ్రహాన్ని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏర్పాటు చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం తెలిపారు. ఈ సందర్భంగా రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విప్లవకారుడు భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రజలను చైతన్యపరిచేందుకు విప్లవ భావాలను వ్యాప్తి చేస్తూ "ఇంక్విలాబ్ జిందాబాద్" అనే నినాదంతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. తక్కువ వయస్సులోనే మాతృదేశ విముక్తి కోసం పోరాడి చిరునవ్వుతో ఉరికంబాన్ని ముద్దాడి అమరుడైన విప్లవ వీర కిషోరం భగత్ సింగ్ స్ఫూర్తిని యువతకు అందించేందుకు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌ను కలిసి వినతి పత్రం అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మాతంగి సాగర్, గుండ్ల లక్ష్మీప్రసన్న, అను సాయి, జశ్వంత్, అభి, చైత్ర తదితరులు పాల్గొన్నారు.



## చెత్త రహిత రామగుండం లక్ష్యం... 5కే రన్‌తో నగరానికి పిలుపు

- **ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో 5కే రన్**
- **క్లీన్ అండ్ గ్రీన్ రామగుండం కోసం ప్రజలందరూ ముందుకు రావాలి**
- **రూ.800 కోట్ల అభివృద్ధితో మారనున్న రామగుండం రూపురేఖలు..ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**
- **ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా 5కే రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ – మేయర్ మహంకాళి స్వామి**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 09 (డిడి9 వార్త):**

రామగుండం, మార్చి 8: చెత్త రహిత రామగుండంగా నగరాన్ని తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన 5కే రన్‌ను మేయర్ మహంకాళి స్వామితో కలిసి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి గోదావరిఖని చౌరస్తా వరకు రన్ నిర్వహించగా, అక్కడ మానవ హారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ రాజకీయాలకు అతీతంగా సమర్థ పరిపాలన అందిస్తున్నదన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక ప్రధాన ఉద్దేశ్యం నగరాన్ని పరిశుభ్రమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దడమేనన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పచ్చదనం, ల్యాండ్‌స్కేప్‌లతో నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. మహిళా సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్నారు. స్వశక్తి సంఘాలకు స్వంత వ్యాపారాల కోసం కోట్లాది రూపాయల సబ్సిడీ రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రంగంలో లక్ష ఉద్యోగాలు, ప్రైవేట్ రంగంలో రెండు లక్షల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్నారు. రామగుండం నగర పునర్నిర్మాణంలో భాగంగా రోడ్ల విస్తరణతో పాటు వాణిజ్య భవనాల నిర్మాణం చురుగ్గా సాగుతోందన్నారు. రాబోయే రెండేళ్లలో అన్ని రంగాల్లో రామగుండం నగరం అభివృద్ధి చెంది ఇతర ప్రాంతాల ప్రజలను ఆకర్షించే నగరంగా మారుతుందని తెలిపారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందిస్తామని హాజరైన వారితో మేయర్ మహంకాళి స్వామి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాలకవర్గం పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరిచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలు చెత్తను బయట పడేయకుండా నగర పాలక సంస్థ స్వచ్ఛ వాహనాలకు ఇవ్వాలని సూచించారు. చెత్తను బయట వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో సుమారు రూ.800 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, త్వరలోనే రామగుండం నగర రూపురేఖలు మారనున్నాయని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్.ఈ గురువీర, ఈ.ఈ పీవీ రామన్, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సీడీపీఓ అలేఖ్య పటేల్, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి, మెప్మా సిబ్బంది, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కమాండెంట్లు తిరుపతి, కేడం శ్రీనివాస్, నగర పాలక సంస్థ ఉద్యోగులు, పీజీ కాలేజ్ వాకర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి ఆద్యంతం పరుగెత్తుతూ పాల్గొన్న వారిని ఉత్సాహపరిచారు.










## రైతన్నకు మనోధైర్యంగా ఎర్రబెల్లి పొలం బాట

- **ఎండిన వరి పంటను పరిశీలించి అధికారులతో మాట్లాడిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**

**పాలకుర్తి మార్చి 09(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం మల్యా తండ, లకావత్ తండాలో నీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలను బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలంలోని ధర్మపురం గ్రామ పంచాయతీ పరిధి మల్యా తండాలో, లకావత్ తండాలో ఎండిన వరి పంటను పరిశీలించి రైతులు రాందాన్,యాకు, సోమ్లా, పూల్య లతో మాట్లాడి స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి వచ్చే 4L కాలువకు నీళ్లు విడుదల చేసి ఎండిపోతున్న పంటలకు నీళ్లు అందించాలని నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి అధికారులకు ఫోన్ చేసి రైతులు భాదలను వారికి తెలియజేసి సాగు నీరు విడుదల చేయవలిసిందిగా కోరిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు గత 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉందని అన్నారు. ముఖ్యంగా తెలంగాణలో రైతాంగం కోసం చెరువులకు నీళ్లు, 24 గంటల విద్యుత్, రైతు బంధు, రైతు భీమా, సకాలంలో ఎరువులు, గిట్టుబాటు అందించి రైతులను రాజు చేశాడు కేసీఆర్ అని గుర్తు చేసుకున్నారు. ఈ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులకు చేసేది ఏమీ లేదు. అస్సలు రైతుల గురించి, వారి అవసరాల గురించి పట్టించుకునే నాథుడే లేకుండా పోయింది. రైతులకు యూరియా దొరకక ఫర్టిలైజేర్ షాప్ లా వద్ద రోజుల కొద్ది వేచి ఉండాల్సిన దుస్థితి వచ్చింది అని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుండి కాలువలకు నీళ్లు విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో నష్టపరిహారం కింద పంట నష్టం ఎకరాకు 30 వేలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక రైతులు పాల్గొన్నారు









## పసర గ్రామపంచాయతీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళా ఉద్యోగులు, గ్రామ మహిళలకు సన్మానం

**గోవిందరావుపేట ,మార్చి 9 (డి డి 9 వార్త)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పసర గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహిళలను ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భూక్య సుమలత అధ్యక్షత వహించారు. గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ విభాగాల మహిళా ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు గ్రామంలోని మహిళలను గుర్తించి వారికి శాలువాలు కప్పి సత్కరించారు. గ్రామపంచాయతీ పాలకమండలి సమక్షంలో మహిళలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య సుమలత మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళలు ఏ విషయంలోనూ తక్కువ కాదని, పోలీస్, సైన్యం, ఉద్యోగాలు సహా అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో కూడా మహిళలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి సంజన, గ్రామ కార్యదర్శి శరత్ బాబు, వార్డు సభ్యులు బి. రాజశేఖర్, సదా లక్ష్మీ, ఏకుల లక్ష్మీ, కురాకుల జ్యోతి, పి. శాంత, బి. బద్రమ్మ, బి. యాకూబీ, యల్. వనజ, జిమ్మ జ్యోతి, బక్క సరితతో పాటు పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించారు.

## పాలకుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి

- పాలకుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి

పాలకుర్తి మార్చి 09(డిడి 9 వార్త) పాలకుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు యంత్ర పరికరాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలు అందించడం ద్వారా వ్యవసాయ పనులు సులభతరం అవుతాయని, ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు అనంతరం, పాలకుర్తి మండల మహిళా సమైక్య భవనంలో కమ్యూనిటీ నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత కుటుంబ సలహా కేంద్రాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు ప్రారంభించారు. కుటుంబాల్లో ఏర్పడే వివిధ సమస్యలకు సలహాలు అందిస్తూ సామరస్యంగా పరిష్కారం చూపేలా ఈ కేంద్రం ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు








## జలగలంచ గొత్తెకోయలపై,,, దౌర్జన్యమేంది,,,,?!!

- ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి,,,
- సాగులో ఉన్న భూములలో తీస్తున్న కందకాలు ఆపాలి.,
- తాడ్వాయి రేంజ్ ఫారెస్ట్ ఆఫీసు ముందు నిరసన,,
- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి.
- ఏటూరునాగారంక్రైం డిడి9 వార్త మార్చి 09

జలగలంచలోని గొత్తెకోయలపై దౌర్జన్యం ఏంది సాగుభూములపై కందకాలు తీయడం 30 ,,40 ఏండ్లుగా సాగుచేస్తుంటె ఇప్పుడువచ్చి అటవీభూములనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు ఈక్రమంల ఈసమస్యను గిరిజనసంఘం దృష్టికి తీసుకపోయారు మండలం జలగ లంచ గ్రామంలో గత మూడు రోజులుగా సాగులో ఉన్న భూములలో ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా కందకాలు తవ్వుతున్నారు దీనిని ఆపాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసు ముందు ధర్నా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జలగంచ గ్రామంలో ఆదివాసులు గత 25 సంవత్సరాలుగా పోడు సాగు చేసుకుంటున్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సమయంలో సర్వేలు కూడా చేపట్టిందని ఎస్టీ సర్టిఫికెట్ లేని కారణంగా వారికి హక్కు పత్రాలు నిలిపి వేసిందని ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్స్ ముందు అధికారంలోకి రాగానే పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తానని చెప్పి మాట తప్పుతున్నదని అన్నారు కొత్తది కొట్టము పాతది వదిలిపెట్టం అనే నినాదంతో ఇక్కడ ఉన్న ఆదివాసులు కొత్తదాన్ని కొట్టకుండా పాత పొలంలోనే సాగు చేసుకుంటున్నా కూడా ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా కందకాలు తీయడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. ఈ తవ్వకాలు ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆదివాసి గ్రామాలపై ఏటూర్ నాగారం మండలం కన్నాయిగూడెం మండలం తాడ్వాయి మండలం లో ఉన్న వలసాదియాసి గుడాలపై గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న దని అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్టుగా ఏం తెలియనట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంగా ఉన్నప్పుడు సీతక్క గారు ఎమ్మెల్యేగా ఉండి అనేక ధర్నాలు పోడు భూములపై చేసిందని కొత్తది కొట్టం పాతది వదిలిపెట్టం అనే నినాదంతో మాట్లాడిందని ఇప్పుడు అధికారంలోకి వచ్చినంక పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వకుండా ఉండడం దుర్మార్గమని అన్నారు.ఇకనైనా ఫారెస్ట్ అధికారులు కందకాలు తవ్వడం ఆపాలని అదేవిధంగా ప్రభుత్వం, మంత్రి సీతక్క స్పందించి వెంటనే ఫారెస్ట్ అధికారులతో సంప్రదించి కంద కాలు తవ్వడం నిలిపివేయాలని లేకపోతే తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమ పోరాటాలు లు ఉధృతం చేస్తామని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మడవి రాము, మడకం సోమయ్య, మడకం వికాస్, ఎట్టి రమేష్, మడవి ఉంగయ్య, మడవి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.





## పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**జనగామ మార్చి 9 (డిడి9) వార్త**

పెంచిన గ్యాస్ సిలిండర్ ధర తగ్గకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు *మోకు కనకా రెడ్డి సిపిఎం జనగాం జిల్లా కార్యదర్శి జనగామ : కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సోమవారం జనగామ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు అనంతరం జరిగిన కార్యక్రమానికి జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్ష వహించగా మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోడీ అమెరికా అధ్యక్షునికి చేతిలో కీలుబొమ్మలాగా మారి యుద్ధాలను ప్రోత్సహిస్తూ చమురూ స్థావురాలపై దాడులు చేస్తూ అనేకమైనటువంటి స్కూల్ ల పైన బాంబులు దాడులు చేస్తూ అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్న మోడీ మాత్రం నోరు మెదపడం లేదు గ్యాస్ ధరను పెంచుతూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ ధరలు విపరీతంగా పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తూ ఉన్నారు అని అన్నారు అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం అంటే కేంద్ర ప్రభుత్వం మహిళలకు అనేకమైన రాయితీలు లేక బహుమతులు ఇస్తారని అనుకుంటే మహిళల పై పెద్ద గుదిబండ వేయడం ఏమిటి అని అన్నారు దీనితోపాటు నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి కాబట్టి దేశంలోనికేంద్ర ప్రభుత్వం ఈ విధానాలు మార్చుకోకపోతే భవిష్యత్తులో మనుగడ సాగించలేదని పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు లేకపోతే రాబేరులలో పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ ఎండి అజారుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు బాల్నె వెంకట మల్లయ్య బూడిది ప్రశాంత్ శాఖా కార్యదర్శులు సురేష్ దామెర అబ్రహం లింకన్ సిద్ధిరాల ఉపేందర్ ఎండి మునీర్ కొండ వరలక్ష్మి అన్న బోయిన రాజు స్వప్న లక్ష్మి గంగరబోయిన మల్లేష్ రాజ్ చిన్నపాగ వెంకటరత్నం కుంటి మురళి పాల్గొన్నారు



## ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం.

**మార్చి 09 డిడి 9వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలంలోని ప్రతి గ్రామంలో నేటి నుంచి అనగామార్చి 10 వ మంగళవారం తేది నుంచి ఏప్రిల్ 9వ తేదీ గురువారం వరకు గ్రామాలలో రోజుకొక గ్రామము చొప్పున ఉచిత గాలి కుంటువ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించబడునని వెంకటాపురం పశువుల డాక్టర్ A D వేణు ,VA రామారావు సోమవారం రోజు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పశుకాపరులు ఆయా గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



# విద్యావాహిని ఆధ్వర్యంలో కెరీర్ మార్గదర్శక కార్యక్రమం

**మంగపేట మార్చి09 డీడీ 9 వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలంలోని జెడ్పి హై స్కూల్ మంగపేట, జెడ్పి హై స్కూల్ కమలాపురం, ఆదర్శ హై స్కూల్, మరియు ఆర్ఎంసీ పాఠశాలలలో విద్యావాహిని సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కెరీర్ మార్గదర్శక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి మేనక , సీనియర్ ఉపాధ్యాయురాలు రామా మాధురి , అలాగే ఆదర్శ హై స్కూల్ ఉపాధ్యాయురాలు బిందు మాధవి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి అనంతరం విద్యార్థులకు అందుబాటులో ఉన్న వివిధ విద్యా అవకాశాలు, ఇంటర్మీడియట్‌లో ఉన్న విభాగాలు, పాలిటెక్నిక్, ఐటీఐ, డిగ్రీ వంటి కోర్సులపై సమగ్రంగా వివరించారు. విద్యార్థులు తమ ఆసక్తి, ప్రతిభకు అనుగుణంగా సరైన విద్యా మార్గాన్ని ఎంచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరుకోవాలని సూచించారు. విద్యావాహిని సంస్థ స్థాపకులు అశోక్ బురా మరియు నర్సింహరావు గాంధర్ల మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన విద్యావాహిని కృత్రిమ మేధస్సు సాధనం ను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ సాధనం ద్వారా విద్యార్థులు తమ చదువులకు సంబంధించిన సందేహాలు, భవిష్యత్తు కెరీర్ అవకాశాలపై సమాచారం సులభంగా పొందవచ్చని చెప్పారు. అలాగే విద్యార్థులు 9121628111 నంబర్‌ను సంప్రదించి తమ సందేహాలకు సమాధానాలు పొందవచ్చని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకతతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను అడిగి భవిష్యత్తు అవకాశాలపై స్పష్టత పొందారు. విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ములుగు జిల్లాలో పదవ తరగతి బోర్డు పరీక్షలు రాయబోయే ప్రతి విద్యార్థికి విద్యావాహిని సంస్థ స్థాపకులు అశోక్ బురా మరియు నర్సింహరావు గాంధర్ల హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ధైర్యంగా, నమ్మకంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.



# భూదాన్ భూములపై అసత్య ప్రచారం ఆపాలి నిర్మల పుల్లారావు....

- **రాజకీయ ప్రయోజనాల కోసం నిజాలను వక్రీకరించి ప్రజలను తప్పదోవ పట్టించే ప్రయత్నం... కాంగ్రెస్ నాయకులు చందు వెంకట ముసలయ్య...**
- **రికార్డుల ప్రకారం వెలుగుమట్ల భూదాన్ భూమి మొత్తం 31.07 ఎకరాలు మాత్రమే.**

**అశ్వరావుపేట:మార్చి 09(డిడి9 వార్త)**

డి సి సి బి మాజీ డైరెక్టర్, నారాయణపురం సొసైటీ మాజీచైర్మన్ నిర్మల పుల్లారావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల విషయంలో కొంతమంది నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి పేరు లాగుతూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం దురదృష్టకరం. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం వెలుగుమట్ల భూదాన్ భూమి మొత్తం 31.07 ఎకరాలు మాత్రమే ఉంది. కొందరు చెబుతున్నట్లుగా పెద్ద ఎత్తున భూములు మాయమయ్యాయో, ఆక్రమించబడ్డాయో అనే మాటలకు ఎలాంటి ఆధారాలు లేవు. 1955 సంవత్సరంలో భూదాన్ భూములు సేకరించబడి పేదలకు పంపిణీ చేయబడ్డాయి. అప్పటి నుండి ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న వివరాల ప్రకారం ఈ భూమి పరిమాణం 31.07 ఎకరాలుగానే నమోదు అయింది. కానీ ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం నిజాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఏ నాయకుడినైనా, ముఖ్యంగా ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన తుమ్మల నాగేశ్వరరావు గారిపై ఆరోపణలు చేయాలంటే ముందుగా పక్కా ఆధారాలు ఉండాలి. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం అంటే ప్రజలను మభ్యపెట్టడమే. భూదాన్ భూముల విషయంలో నిజాలు బయటకు వస్తున్న ఈ సమయంలో, కొందరు తమ రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.

నిజం ఒక్కటే...
వెలుగుమట్ల భూదాన్
భూమి 31.07 ఎకరాలే.
అది రికార్డుల్లో స్పష్టంగా ఉంది.
అందుకే వాస్తవాలు తెలుసుకోకుండా గొప్ప నాయకుడిపై ఆరోపణలు చేయడం మానేసి, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని కోరుతున్నాం.







# మహిళలు, విద్యార్థుల్లో సైబర్ భద్రతపై చైతన్యం

- **అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 09 (డిడి9 వార్త):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు, విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికా గోయల్ ఆదేశాల మేరకు, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. రామగుండం కమిషనరేట్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ డి. వెంకట రంగారెడ్డి, ఇన్‌స్పెక్టర్ జె. కృష్ణమూర్తి, సైబర్ క్రైమ్స్ ఇన్‌స్పెక్టర్ నాగపూరి శ్రీనివాస్ మరియు సిబ్బంది కలిసి గవర్నమెంట్ డిగ్రీ & పీజీ కాలేజీ, సింగరేణి మెడికల్ కాలేజీల్లో మహిళలు, విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ వారియర్స్ కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.





# 97 మంది లైసెన్స్డ్ సర్వేయర్ల ఉత్తీర్ణత

- **లైసెన్సు సర్వేర్ లోయూనియన్ ఏర్పాటు**
- **యూనియన్ అధ్యక్షునిగా కొండబోయిన దిలీప్ ప్రధాన కార్యదర్శిగా బోనగాని సందీప్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లాలో లైసెన్స్డ్ సర్వేయర్లు 97 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా లైసెన్సు సర్వేయర్ల సంఘం ఏర్పాటు జరిగింది. యూనియన్ అధ్యక్షుడిగా జీవంతరావు పల్లెకు చెందిన కొండబోయిన దిలీపు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఉపాధ్యక్షునిగా రాజమనోహర్ ఈరెల్లి, సెక్రటరీగా బొనగాని సందీప్, జనరల్ సెక్రెటరీగా పోరిక సునీల్, పాయం నిశాంత్, కోఆర్డినేటర్లుగా బుచ్చిబాబు ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# VRK పురం గ్రామపంచాయతీ పరిధిలో అదనపు ట్రాన్స్ఫార్మర్ బిగించిన విద్యుత్ శాఖ.

- **PM JGUA స్కీమ్ ద్వారా మీటర్లు లేని గిరిజనులు ఉచితంగా మీటర్లు పొందగలరు..**
- **ADE బి.ఉమారావు.**

**మార్చి 09 డిడి9 వార్త వెంకటాపురం.**

నూగురు వెంకటాపురం మండలంలోని అన్ని గ్రామాలలో నిరంతర విద్యుత్ సరఫరాకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని విద్యుత్ శాఖ ఏడిఈ ఉమారావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం వి ఆర్ కె పురం గ్రామం లో క్రొత్తగా 25 కెవిఎ సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రధానమంత్రి దర్తీ అభియాన్ యోజన కార్యక్రమంలో భాగంగా వాజేడు, వెంకటాపురం మండలాలలోని గిరిజన గ్రామాలలో వెలుగులు నింపడం కొరకు మీటర్లు లేని వారికి ఉచితంగా అవసరం ఉన్నచోట ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ స్తంభాలు వేసి సర్వీస్ వైర్ తో పాటు మీటర్లను బిగించడం జరుగుతుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో వి ఆర్ కె పురం సర్పంచ్ శ్రీమతి డి రమ్య మాట్లాడుతూ వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను మరియు కొత్తగ స్తంభాలు పంచాయతీ పరిధిలోని కొన్ని వీధుల్లో ఏర్పాటు చేయాలని ఏడిఈ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం విద్యుత్ శాఖ ఏ ఈ హనుమాన్ దాస్,ఏఎల్ఎం ఫరీద్, సర్పంచ్ డి.రమ్య,ఉపసర్పంచ్ పి.రాజేశ్వరి,వార్డ్ మెంబర్ డి.రవి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# MRPS తెలంగాణ రాష్ట్ర మాదిగ గారి ఆదేశాల మేరకు

**జనగామ మార్చి 9(డిడి 9వార్త )బ్యూరో**

ఈ రోజు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో MRPS జనగామ జిల్లా అధ్యక్షులు మేడ స్వామి మాదిగ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కి MRPS రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి ప్రభాకర్ మాదిగ మరియు అన్ని మండలాల అధ్యక్షులతో కలసి మెమోరాండం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి ప్రభాకర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాదిగలకు ఇచ్చిన హామీలు వారి డిమాండులను లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు గౌ"CM రేవంతు రెడ్డి గారికి చేరే విధంగా గౌరవ కలెక్టర్ గారుప్రత్యేక చొరువ తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ పార్నంది రమేష్ మాదిగ జఫర్ ఘడ్ మండల అధ్యక్షులు కలకోట సురేందర్ మాదిగ చిల్పూర్ మండల అధ్యక్షులు ఎడ్ల రవీందర్ మాదిగ జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ జిల్లా నరేష్ మాదిగ జనగామ మండల అధ్యక్షులు బద్దింటి మల్లేష్ మాదిగ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మహంకాళి విష్ణు మాదిగ మరియు అన్నీ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించి అధిక దిగుబడి సాధించాలి




- **ఆత్మ చైర్మన్ కర్నాటి కోటేశ్వరరావు**

**బోనకల్,మార్చి09,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని ముష్టికుంట్ల రైతు వేదికలో ఆత్మ పథకం కింద రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆత్మ చైర్మన్ కర్నాటి కోటేశ్వర రావు మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించి అధిక దిగుబడి సాధించాలని రైతులకు సూచించారు. మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు స్వర్ణ విజయచంద్ర మాట్లాడుతూ రైతులు విచ్చలవిడిగా యూరియా వినియోగించటం వలన భూమి నీరు మరియు వాతావరణం కాలుష్యం అయిందని రైతులు యూరియాని తగ్గించాలని కోరారు. వివిధ పంటలో ఎరువులు ఎప్పుడు వేసుకోవాలి ఎంత మోతాదులో వేసుకోవాలి, నానో యూరియా మరియు నానో డి ఏ పి వల్ల ఉపయోగాలు మరియు అధిక సాంద్రత పత్తి వల్ల ఉపయోగాలు మరియు నిషేధిత ప్రత్తి గురించి వివరించారు,గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పంటలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అధిక దిగుబడిన సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో కంపెనీ వారు డ్రోన్లు ఎలా ఉపయోగించాలని డెమో వేసి చూపించడం జరిగింది. జిల్లా టీజీ రెడ్కో మేనేజర్ అజయ్ కుమార్ పీఎం కుసుమ్ పథకం కింద బోనకల్ మండలంలో 22 గ్రామాలు ఎంపిక చేశారని ఆ గ్రామాలలో సుమారు ఆరు లక్షల రూపాయలు విలువైన సోలార్ పంప్ సెట్ లను ఉచితంగా రైతులకు ప్రభుత్వ ఇస్తుందని రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్,ఆత్మ కమిటీ డైరెక్టర్లు కందుల పాపారావు, నల్లమోతు సత్యనారాయణ, ఏఈవో త్రివేణి,ఇఫ్కో మేనేజర్ నాగార్జున గ్రామ రైతులు పాల్గొన్నారు.



## పశువులకు ఉచిత గాలికుంటువ్యాధి

# నిరోధక టీకాలు

- **మండల పశుసంవర్ధక అధికారి డా.అన్వేష్**

**బోనకల్,మార్చి09,(డీడీ9 వార్త):**

జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమములో ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహాయంతో ప్రతి సంవత్సరం (6) నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వటం జరుగుతోందని మండల పశుసంవర్ధక అధికారి డా. అన్వేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఈ సంవత్సరం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని మండలంలో అన్ని గ్రామాలలో పశువైద్య బృందాలు ప్రతీ గ్రామాన్ని సందర్శించి, (3) నెలల వయస్సు దాటిన గేదె జాతి, గోజాతి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు 10 మార్చి, 2026 నుండి 9 ఏప్రిల్, 2026 వరకు పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలను పశువైద్య,పశుసంవర్ధక శాఖ సిబ్బంది ముందుగా నిర్ణయించిన తేదిల వారిగా ఆయా గ్రామాలకు వచ్చి ఉచితంగా టీకాలు వేయటం జరుగుతుందని అన్నారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు తీవ్రమైన జ్వరం, పాడి పశువులలో పాలదిగుబడి గణనీయంగా తగ్గటం, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గటం వలన రైతులకు అపారమైన ఆర్థిక నష్టం కలుగుతుందని పశుసంవర్ధక అధికారి అన్నారు. ఈ టీకాలు చూడి పశువులకు కూడా సరక్షితమైనవని, రైతు సోదరులందరు తమ పశువులకు టీకాలు వేయించి, గుర్తింపు కొరకు చెవిపోగును వేయించి వివరాలు భారత్ పశుధాన్ యాప్ (BHARAT PASUDHAN APP) లో నమోదు చేసుకోవాలని, విలువైన పశు సంపదను గాలికుంటు వ్యాధి నుండి రక్షించుకొని మన రాష్ట్రాన్ని గాలికుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా కొనసాగించటానికి సహకరించాలని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలపై అధికారుల నిర్లక్ష్యం

- **ఇటీవల ఏటూరునాగారం ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థినుల అస్వస్థత**
- **వాంతులు, విరోచనాలతో తీవ్ర అవస్థలు పడిన విద్యార్థినులు**
- **రెండు దఫాలుగా జరిగిన ఘటనలతో ఆందోళన**
- **ఆసుపత్రిలో చికిత్స పొందిన విద్యార్థినులు**
- **అసలు కారణాలపై ఇంకా స్పష్టత లేదు భోజనం నాణ్యతా? లేక తాగునీటి సమస్యా? అంటూ అనుమానాలు**
- **ఘటనపై ఐటిడిఏ అధికారులు పరిశీలన చేయలేదన్న ఆరోపణలు**
- **కలెక్టర్, ఎస్పీ హాస్టల్ సందర్శించలేదన్న విమర్శలు**
- **తహశీల్దార్, ఎంపిడిఓలుకి సైతం పట్టట్లేదా అంటూ ఆగ్రహం**

**ఏటూరునాగారం క్రైమ్ , మార్చి 9,(డిడి9 వార్త):**



ఏజెన్సీ ప్రాంతాల్లో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు, గిరిజన హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురయ్యి ప్రాణాలు సైతం కోల్పోతున్న ఘటనలు చూస్తూనే ఉన్నాము,తాజాగా ఏటూరునాగారం ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో రెండు దఫాలుగా విద్యార్థినులు వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురై తీవ్ర అవస్థలు పడిన సంఘటన అందరికీ విదితమే అయినప్పటికీ ఆశ్రమ పాఠశాలల అటు ఐటీడీఏ కానీ ఇటు సంబంధిత అధికారుల కానీ పర్యవేక్షించిన దాఖలాలు లేవు,మామూలు సమయంలో ఎలాగో సందర్శించరు కనీసం విద్యార్థులు అనారోగ్య పాలైన అప్పుడైనా అధికారులు పట్టించుకుంటే నిర్లక్ష్యపు నీడలో తరచు గురయ్యే సమస్య నుండైన భయట పడొచ్చని భావిస్తున్న విద్యార్థులకు కనీసం అధికారులు మొక్కుబడిగా అయిన స్పందించకపోవడంతో కనీస సౌకర్యాలు లేక అలమటుంచిపోతున్న ఆ చిన్నారులకు మేమున్నాం ఇక్కడ ఉండొచ్చు అని భరోసా ఇచ్చేందుకు అధికారుల రాకపోవడం శోచనీయం. ఈ మధ్య కాలంలో అస్వస్థతకు గురైన విద్యార్థినులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించినప్పటికీ, అసలు కారణాలపై ఇంకా స్పష్టత రాలేదు.కనీసం విచారణ కూడా చేపట్టకపోవడం పట్ల విద్యార్థినుల తల్లి తండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లల్ని బాగా చదివిపిచ్చుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పై ఉన్న నమ్మకం తో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో చేర్పించామని,ప్రైవేట్ రెసిడెన్షియల్ స్కూల్లకు ఏ మాత్రం తీసిపోకుండా విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారని పంపిస్తే ఇలా ప్రాణాలు మీదకు తీసుకువస్తున్నారని అనుకోలేదని వారు కన్నీరు మున్నీరు అవుతున్నారు.హాస్టల్‌లో అందిస్తున్న భోజనం నాణ్యత లోపించిందా, లేక తాగునీటి సమస్య వల్ల ఈ ఘటన చోటు చేసుకుందా అనే విషయాలపై ఐటిడిఏ అధికారులు స్థలానికి వెళ్లి పరిశీలించలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత పెద్ద ఘటన జరిగినప్పటికీ జిల్లా కలెక్టర్, ఐటిడిఏ అధికారులు, జిల్లా ఎస్పీ హాస్టల్‌ను సందర్శించకపోవడం బాధాకరం అని విద్యార్థి తల్లి తండ్రులు వాపోతున్నారు . స్థానిక స్థాయి అధికారులు అయిన తహశీల్దార్, ఎంపిడిఓలు కూడా హాస్టల్‌కు వెళ్లి పరిస్థితులను తెలుసుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆరోపిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఐటిడిఏ పరిధిలో అనేక ఆశ్రమ పాఠశాలలు, గిరిజన హాస్టళ్లు కొనసాగుతున్నాయి. తాడ్వాయి మండలంలోనే ఎనిమిది ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు ఉండగా, ఏటూరునాగారం, మంగపేట మండలాల్లో దూరప్రాంతాల్లో మరికొన్ని విద్యా సంస్థలు నడుస్తున్నాయి. తాడ్వాయి మండలంలో పది వరకు అడవి గ్రామాలు ఉండటంతో అక్కడి విద్యార్థుల పరిస్థితులపై అధికారులు తరచూ పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇలాంటి ఘటనలు గతంలో చోటుచేసుకున్నప్పుడు జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ, జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి పరిస్థితులను పరిశీలించేవారని గిరిజన గుర్తు చేసేరు. ప్రస్తుతం మాత్రం అలాంటి స్పందన కనిపించడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గిరిజన విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన అంశాన్ని అధికారులు అత్యంత ప్రాధాన్యంతో తీసుకొని హాస్టళ్లలో భోజనం, తాగునీరు, ఆరోగ్య సదుపాయాలపై సమగ్ర విచారణ చేపట్టాలని విద్యార్థి తల్లితండ్రులు,స్థానికులు గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**వాజేడు, మార్చి 9 (డీడీ9 వార్త):•**



ములుగు జిల్లా వాజేడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ ప్యానెల్ స్క్రీన్ ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలను విద్యార్థులు సమర్ధవంతంగా రాయడానికి అనుసరించాల్సిన విధానాలను సోదాహరణంగా వివరించారు. విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించేందుకు పాటించాల్సిన పద్ధతులపై మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగిత రాణ TSAT ద్వారా పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారం విద్యార్థులతో కలిసి మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు వీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా, నిద్రలేమి లేకుండా ఆరోగ్యంగా ఉంటూ పరీక్షలకు హాజరవ్వాలని సూచించారు. సబ్జెక్టులపై భయాందోళనలు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు, ఆంగ్ల ఉపాధ్యాయుడు చల్లగురుగుల మల్లయ్య, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బొగ్గం కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.





## కేజీబీవీ యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ పే ఇవ్వాలి

**బోనకల్,మార్చి09,(డీడీ9 వార్త):**
కేజీబీవీ యు ఆర్ ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం బేసిక్ ఇవ్వాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం కేజీబీవీ ఉపాధ్యాయులు డిమాండ్స్ తో కూడిన ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ కేజీబీవీ ఎస్ఓ లకు ప్రిన్సిపల్ బేసిక్ పే ఇవ్వాలని,పిజిసిఆర్టి లకు జేఎల్ బేసిక్ పై ఇవ్వాలని, సిఆర్టిలు,సిఆర్పి లకు స్కూల్ అసిస్టెంట్ బేసిక్ పై ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు 29 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని,హెల్త్ కార్డులు ఇవ్వాలని,బేసిక్ పే వేతనాల అమలు కోరుకు పిఎబిలో బడ్జెట్ కేటాయింపు చేయాలని కేర్ టేకర్స్ ను నియమించాలని,ఉపాధ్యాయులపై పని ఒత్తిడిని తగ్గించాలని కోరారు .ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండలాధ్యక్షులు చిన్న రంగారావు, సిఆర్పిల సంఘం రాష్ట్ర నాయకులు మహబూబ్ పాషా, కేజీబీఎస్ఓ ఇస్లావత్ సక్కుబాయి,టీఎస్ యుటిఎఫ్ మండల కోశాధికారి పి.నరసింహారావు,మండల ఉపాధ్యక్షులు పి.గోపాలరావు,కేజీబివి కన్వీనర్ పి. రాణి,సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, హరికృష్ణ,రేఖం శ్రీనివాసరావు,సీసీఓ మల్లికార్జున్,టి మేరీ రాణి,పిలావణ్య, డి చంద్రకళ,బి నిర్మల,వి రత్నకుమారి,కె.మరియమ్మ,సుధారాణి డి సుజాత,యం.విజయ కుమారి,ఝాన్సీ యం.మానస తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆత్మీయ వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమం..

- **మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆత్మీయ వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమం..**
- **120 మంది ఆసుపత్రి సిబ్బంది కి ప్రశంసా పత్రాలు అందజేత..**
- **ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**మణుగూరు. మార్చి 9 (డి డి 9వార్త)**
భద్రాద్రి జిల్లా, మణుగూరు పట్టణం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోమవారం నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు, సన్మాన సభలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇక్కడ సేవలను పూర్తి చేసుకుని ఉన్నత చదువుల కొరకు ఉస్మానియా యూనివర్సిటీ కి వెళుతున్న సందర్భంగా డాక్టర్ సునీల్ మంజనేకర్ గారికి ఎమ్మెల్యే పాయం ఆత్మీయ సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆసుపత్రి అభివృద్ధి కి డాక్టర్ సునీల్ చేసిన సేవలను ప్రశంసించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో 120 మంది ఆసుపత్రి సిబ్బంది కి ప్రశంసా పత్రాలను అందజేశారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు సిబ్బంది చేస్తున్న సేవలు, కృషి అభినందనీయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ రవిబాబు, ఏరియా ఆసుపత్రి వైద్యులు సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, రహీమ్ పాషా తదితరులు పాల్గొన్నారు.





## మధ్యాహ్న భోజనం సరుకులు ప్రభుత్వమే సరఫరా చేయాలి



అల్పాహారం పది నెలల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి
**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ములుగు జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయం వద్ధ ధర్నా నిర్వహించి గ్రీవెన్స్ లో వినతిపత్రం అందచేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ మధ్యహ్న భోజనాలను ప్రతీరోజు పరిశీలించాలని కలెక్టర్ల సధస్సులో సూచించిన ముఖ్యమంత్రి, మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు కూడా పెంచితే భాగుండేది అన్నారు, మార్కెట్ ధరలకు, ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జీలు పొంతనే లేనందున నాన్యతతో ఎలా చేస్తారు. అన్నారు మార్కెట్ లో గ్రుడ్డు ధర రూ,, 8/ లబిస్తుంటే, ప్రభుత్వం మాత్రం రూ,, 6/ చెల్లిస్తుంది, రెండు రూపాయల నష్టంతో వారానికి మూడు గ్రుడ్లు ఎలా వడ్డించాలో అధికారులే చెప్పాలని అన్నారు, కనుక ప్రభుత్వం పూర్తిగా సరుకులు సప్లై చేయాలని, ఎన్నికల హామీ అయిన రూ,, 10000/ల వేతనాలు చెల్లించాలని, అలాగే అకారణంగా కార్మికులను తొలగించ కుండా జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేసారు, సమస్యలు పరిష్కారం కాని పక్షంలో అసెంబ్లీ సమావేశాల సంధర్భంగా చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అన్నారు, ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ, గున్నాల రాజకుమారి, ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, గడ్డం భారతి, కుడుముల సమ్మక్క,మద్ధిబోయిన భారతి, భాగ్య, సామ సమ్మక్క,రాధ, మహేశ్వరీ, సమ్మక్క, కమల, బుల్లి, పుష్ప, మణెమ్మ, కవిత, నాగరాణి,అనసూర్య, పెంటమ్మ, సరోజన, తదితరులు పాల్గొన్నారు.



## హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (HPV) వ్యాక్సిన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం..



- **ఐ టి సి సంస్థ వారి సౌజన్యంతో రూ. అయిదు లక్షల విలువ చేసే వీల్ చైర్స్ ను ఆసుపత్రికి అందజేత..**

**మణుగూరు. మార్చి 9 (డి డి 9వార్త)**
భద్రాద్రి జిల్లా, మణుగూరు పట్టణం లోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి లో సోమవారం నాడు హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (HPV) వ్యాక్సిన్ కేంద్రాన్ని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. ఆడపిల్లల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఈ టీకా ఎంతో దోహదపడుతుందని,అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జరిగిన మరో కార్యక్రమం లో ఐటిసి సంస్థ వారి సౌజన్యంతో మణుగూరు ప్రాంతీయ వైద్యశాలకు వితరణ గా అందజేసిన అయిదు లక్షల రూపాయల విలువైన వీల్ చైర్ లను ఆసుపత్రికి అందజేశారు. రోగుల సౌకర్యార్థం ఐటిసి సంస్థ వారు వీటిని అందజేయడం అభినందనీయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సునీల్, నూతన ఆర్ఎమ్ఓ గౌరీ శంకర్,వైద్యులు రాంప్రసాద్, రామక్రిష్ణ, స్వాతి,సంజీవరావు తోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, శివ సైదులు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## విద్యార్థులు మత్తు పదార్థాలకు ఆకర్షితులు కావద్దు

- **ప్రతి పాఠశాలలో ప్రహరీ క్లబ్బులను నిర్వహించాలి-**
- **జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు నిర్వహించబడినటువంటి మత్తు పదార్థాల నిర్మూలన కార్యక్రమం పై ఒకరోజు జిల్లాస్థాయి వర్క్ షాప్ నిర్వహించబడగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి గారు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వర్క్ షాప్ కి హాజరైన ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి డీఈఓ సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాలకు ఆకర్షితులు కావద్దని తాత్కాలిక ఆనందం కోసం తీసుకునే మత్తు పదార్థాలు జీవితాన్ని నరక కూపంలోకి నెట్టివేస్తాయని మీ తల్లిదండ్రుల కలలను మీ భవిష్యత్తును కాలరాస్తాయని వారు అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని మీ పాఠశాలలో లేదంటే మీ చుట్టూ సమాజంలో ఎవరైనా మత్తు పదార్థాలకు, డ్రగ్స్ కి అలవాటు పడుతున్నట్లు మీరు గమనించినట్లయితే వెంటనే మీ ప్రధానోపాధ్యాయుల ద్వారా స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలని తద్వారా డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలని వారు అన్నారు. ప్రతి పాఠశాలలో ప్రహరీ క్లబ్బులు నిర్వహించాలని అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సభ్యులుగా ఒక సీనియర్ టీచర్ 6 నుంచి 9 తరగతి వరకు ప్రతి తరగతి నుండి ఒకరు లేదా ఇద్దరు విద్యార్థులు ఉండాలని ప్రహరీ క్లబ్బులను పటిష్టంగా నిర్వహించాలని డీఈవో గారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ శ్యాంసుందర్ రెడ్డి, తెలంగాణ అంటి నార్కోటిక్స్ బ్యూరో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్స్పెక్టర్ రవీందర్, యూ . ఉపేందర్ సుబిన్స్పెక్టర్ , బి. శ్రీనివాస్ సుబిన్స్పెక్టర్ ములుగు, శంకర్ హెడ్ కష్టాల్, సురేష్ కష్టాల్ మరియు చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి రమాదేవి మరియు జిల్లాలోని 30 ఉపాధ్యాయులు 40 విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# అవయవదానంతో నలుగురికి పునర్జన్మ.

- **రైతు పోశెట్టి కుటుంబం ఆదర్శం.**
- **వాకింగ్ లో రోడ్డు ప్రమాదం.**
- **బ్రెయిన్ డెడ్ అయిన రైతు పోశెట్టి.**
- **అవయవాలను దానం చేసిన కుటుంబం.**
- **అభినందించిన జీవన్ దాన్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు.**

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 11:**

పెద్దపల్లి జిల్లా ఓదెలకు చెందిన రైతు బద్దె పోశెట్టి (61) మరణానంతరం అవయవదానం చేసి నలుగురికి పునర్జన్మ ప్రసాదించిన ఘటన హృదయాలను కదిలిస్తోంది. జీవితాంతం కష్టపడి కుటుంబాన్ని పోషించిన ఈ రైతు, మరణానంతరం కూడా తన అవయవాలతో మరికొందరికి జీవం అందించారు. వివరాల్లోకి వెళితే...

**వాకింగ్ కు వెళ్ళి రోడ్డు ప్రమాదానికి గురై..**

ఈనెల 6న పోశెట్టి ఉదయం మార్నింగ్ వాక్‌కు వెళ్తుండగా, వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను కుటుంబ సభ్యులు వెంటనే కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి కి తరలించారు. వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ ఈనెల 8న ఆయన బ్రెయిన్ డెడ్ అయినట్లు ప్రకటించగా, సోమవారం అవయదాత పార్థీవ దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

**దుఃఖంలోనూ.. అంగీకారం..**

జీవన్ధాన్ సంస్థ ప్రతినిధులు, ఆసుపత్రి వైద్యులతోపాటు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి, దొమ్మటి పోశెట్టి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, కుటుంబ సభ్యులకు అవయవదానం ప్రాధాన్యతను వివరించారు. దుఃఖంలో కూడా స్పందించిన ఆయన భార్య రమాదేవి గొప్ప మనసుతో ముందుకు వచ్చి భర్త అవయవాలను దానం చేయడానికి అంగీకరించారు.

**నలుగురికి పునర్జన్మ...**

బ్రెయిన్ డెడ్ తో మృతి చెందిన పోశెట్టి కిడ్నీలు, కాలేయం, ఊపిరితిత్తులను అవసరమైన నలుగురు రోగులకు అమర్చి వారికి కొత్త జీవితం అందించారు. అవయవదానం చేసిన పోశెట్టికి ఆసుపత్రి సిబ్బంది ఘనంగా గౌరవ వందనం సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మృతదేహాన్ని స్వగ్రామమైన ఓదెలకు



తరలించగా సోమవారం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

**ఆదర్శంగా నిలిచిన పోశెట్టి కుటుంబం...**

విషాదంలో ఉన్న పోశెట్టి భార్య రమాదేవి, కొడుకులు, కోడళ్ళు రాకేష్ దివ్య కార్తీక్ శిరీష, కూతుళ్ళు, అల్లుళ్ల పావనిసంతోష్, బంధువులు తిప్పని అజయ్ కుమార్ మాధవి, మహేందర్ తదితరులు అవయవదానం చేయడానికి తీసుకున్న నిర్ణయం సమాజానికి ఆదర్శమని, నలుగురికి పునర్జన్మ కల్పించారని హైదరాబాద్ లోని జీవంధాన్ సంస్థ ప్రతినిధులతోపాటు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతి





నిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, కే.ఎస్.వాసు, వెల్ది కవిత, అనంతరాములు, గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, హేతం రాజేంద్రప్రసాద్ అభినందించారు. వారి సేవా భావం సమాజానికి ఆదర్శమని కొనియాడారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 6 షార్ట్ టర్మ్ కోర్సులని ప్రారంభించిన ఎమ్మెల్యే

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 11:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 6 షార్ట్ టర్మ్ కోర్సులను ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు.ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణా రావు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఐటీఐ లను పట్టించుకోలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏటీసీ లు గా మార్చి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాం ..1.75 లక్షల సి ఎస్ ఆర్,నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చాం ..నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు కల్పించాం ...ఏటీసీ లను అందరూ సద్వినియోగం చేసుకోవాలి...ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నుగ్గిళ్ల మల్లయ్య మరియు కౌన్సిలర్లు మరియు కళాశాల ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి మరియు విద్యార్థులు మరియు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు చూస్తే ప్రమాదకరం ప్రయాణించేది ఎలా..?

- **వాగు ఆగిన పనులు పూర్తి చేయరా....**
- **ప్రమాదకరంగా మారిన రోడ్డు పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**
- **నెలలు గడుస్తున్న చెరువు అలుగు పనులు పూర్తి చేయరా...**
- **ఆర్ అండ్ బి అధికారుల ఇది కనిపించడం లేదా**
- **అధికారులకు తెలిసి కూడా తెలియనట్టు నటిస్తున్నారా...**
- **వాహనదారులకు ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా...**
- **కూత వేటు దూరంలో కలెక్టర్ కార్యాలయం అయినా పట్టించుకోని అధికారులు**

**మహేశ్వరం, మార్చి 09(డిడి9వార్త):**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిరాల గ్రామంలో రావిరాల పెద్ద చెరువు వర్షాకాల సమయంలో చెరువు నిండిపోయి భారీగా వరద నీరు వస్తున్న క్రమంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెరువు నుండి వచ్చే అలుగు నీరు తొందరగా వెళ్ళి పోవడానికి అప్పటి అధికారులు నాల తవ్వి వదిలేశారు. వర్షాలు తగ్గి వాటరు పూర్తిగా ఆగిపోయి నెలలు గడుస్తున్న వాగు ఆగిన పనులు పూర్తి చేయడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెలలు గడుస్తున్న ప్రమాదకరంగా ఉన్న అధికారులకు కనిపించడం లేదా అనే స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న నిత్యం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే అధికారులు ఇదే దారిలో పోతూ ఉంటారు మరి ఎందుకు అధికారుల నిర్లక్ష్యం అర్థం కావడం లేదని గ్రామ ప్రజలు అంటున్నారు. ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా అని స్థానిక గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పలు పత్రికలలో పలు వరుస కథనాలు వచ్చిన అధికారులు చీమకుట్టినట్టు కూడా లేదు అక్కడ ప్రమాదం జరిగితే కానీ అప్పటి వరకు అధికారులు పట్టించుకోరా.. అధికారులకు తెలిసి కూడా తెలియనట్టు నటిస్తున్నారా... ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం వ్యవసాయ శాఖ అధికారులు వీటి పారుదల శాఖ అధికారులు సమస్య పట్ల జోక్యం చేసుకొని తక్షణమే పరిష్కారం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. నెలలు గడుస్తున్న ప్రమాదకరంగా ఉన్న సమస్యని అధికారులు ఎందుకు గుర్తించడం లేదని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యను గుర్తించడం లేదా లేక అధికారులు నిద్రపోతున్నారా... ఈ సమస్య పరిష్కారం కోసం కలెక్టర్ డిప్యూటీ కలెక్టర్ జోక్యం చేసుకోని పరిష్కారం చేయాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఈ సమస్య కోసం స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ జోక్యం చేసుకోవాలని రావిరాల గ్రామ ప్రజలు కోరుతున్నారు.



